ప్రజాశక్తి

శనివారం 17 డిసెంబరు 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

గల్లంతైన వారి కోసం గాలిస్తున్న దృశ్యం; రోదిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారుల మృతదేహాలు (అంతర్‌చిత్రాల్లో)

పటమటలో విషాదఛాయలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

యనమలకుదురు వద్ద కృష్ణానదిలో ఈతకు వెళ్లి గల్లంతైన బాలురు పటమట ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. స్థానికంగా ఎక్కడ చూసినా వారి గురించే చర్చించుకోవడం కనిపించింది. అయ్యో... పిల్లలు స్కూలుకు వెళ్లి వచ్చి కాసేపు సరదాగా ఆడుకోవడానికి వెళితే ఇలా అయ్యిందేంటి అంటూ తల్లిదండ్రులను ఓదారుస్తున్నారు. గల్లంతైన బాలుర తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

పిల్లలు ఆడుకుంటున్నారనుకున్నాం

తమ పిల్లలు ఈతకు వెళ్లి గల్లంతయ్యారనే విషయం తెలియడంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గల్లంతైన విద్యార్థుల తల్లిదండ్రులంతా కూలి పనులు చేసుకునే వారే. ఒకరు పరుపుకులు కుట్టడం, మరొకరు పూలు అమ్మడం, మరొకరు లారీ డ్రైవరు, ఎలక్ట్రీషియన్ పని ఇలా ఎవరికి వారు తమ పనులకు ఉదయాన్నే వెళ్లారు. పిల్లలు ఇంటి వద్దనే ఉంటారనుకున్నారు. కానీ అనుకోని విధంగా

(మిగతా 6లో)

ప్రాణం తీసిన ఈత సరదా

ప్రజాశక్తి - పెనమలూరు : సరదాగా ఈతకు వెళ్లిన ఐదుగురు విద్యార్థులు కృష్ణానదిలో గల్లంతయ్యారు. విజయవాడ పటమటకు చెందిన షేక్ బాజీ (15), దూదేకుల హుస్సేన్ (15), తోట కామేష్ (15), మద్దాల బాలు (17), ఇనకోట్ల గుణశేఖర్ (మున్నా) (14)తోపాటు షేక్ ఖాసీం అలీ, పిన్నింటి శ్రీను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో సమీపంలోని కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు వద్ద కృష్ణా నదిలో సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తూ గల్లంతయ్యారు. అలీ, శ్రీనులను స్థానికులు రక్షించారు. మిగిలిన వారిలో కామేష్, గుణశేఖర్ (మున్నా) మృతదేహాలు లభ్యమయ్యాయి.

స్పందించిన మత్స్యకారులు....ఒకరి ప్రాణాలు రక్షించారు...

ప్రజాశక్తి - పెనమలూరు : యనమలకుదురు సమీపంలోని కృష్ణానదిలో ఐదుగురు బాలలు నీటమునిగిన ఘటనలో మత్స్యకారులు సకాలంలో స్పందించడంతో ఒక బాలుడు ప్రాణాలతో బయటపడ్డారు. ఏడుగురు బాలల్లో ఒకరు దిగేందుకు భయపడటంతో ఆరుగురు బాలలు నీటిలో దిగారు. వీరందరూ దర్శిపేట, అంబేద్కర్‌నగర్‌కు చెందివారే. అందరూ చిన్న పిల్లలే. నీట మునిగిన సమయంలో ఒక బాలుడు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండటంతో సమీపంలో చేపలవేటలో ఉన్న మత్స్యకారులు హుటాహుటిన చేరుకుని ఒకరిని బయటకు లాగారు. అతను ప్రాణాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పడమటలంక మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు ఎన్.కాళీ తదితరులు పోలీసులకు సమాచారం అందించి బాలలు మునిగిన ప్రాంతానికి చేరుకున్నారు. నీటిలో దిగి వెతకగా ఒక బాలుడి మృతదేహం దొరికింది. వలలతో గాలించగా మరో బాలుడి మృతదేహం బయటకు వచ్చింది. అప్పటికి అక్కడకు చేరుకున్న పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై సొసైటీ అధ్యక్షులు కాళీ మాట్లాడుతూ కృష్ణానదిలో అది ఈతకొట్టేందుకు అనువైన ప్రాంతం కాదని, అయినా చిన్న పిల్లలు అక్కడకు వెళ్లి నీటమునగడం తీవ్రంగా కలిచివేసిందన్నారు. విషయం తెలిసిన వెంటనే గజ ఈతగాళ్లను తీసుకుని సంఘటనా స్థలానికి వచ్చామని, అప్పటికే జరగాల్సిన ఘోరం జరిగిపోయిందని పేర్కొన్నారు.

మృత్యు కేంద్రంగా... కథనం 6వ పేజీలో

ఉద్యమ విస్తరణకు కృషి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు పిలుపు

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తిరిగి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్ : దేశవ్యాప్తంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమ విస్తరణకు కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. వన్‌టౌన్‌లోని శ్రీలక్ష్మీనగర్ (మాడపాటి క్లబ్)లో రెండు రోజులపాటు జరిగిన సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ శుక్రవారం విజయవంతంగా ముగిసింది. నర్సింగరావు ముగింపోపన్యాసం చేస్తూ ఆయా రంగాల్లోని ఉద్యోగులు, కార్మికులు పని ప్రదేశాలు, నివాస ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకొని నిరంతరం వారి సమస్యలపై పని చేస్తూ ఉద్యమాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సిఐటియు శ్రేణులపై ఉందన్నారు. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకుంది. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్ శ్రీనివాస్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 45 మందితో నూతన కమిటీ, 18 మందితో ఆఫీసు బేరర్లు ఎన్నికయ్యారు.

(పూర్తి వివరాలు 4వ పేజీలో)

18,19 తేదీల్లో సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఈనెల 18, 19వ తేదీల్లో సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభ గన్నవరంలో జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మచిలీపట్నంలోని సిఐటియు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి తీన్‌మూర్తి చౌక్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం అక్కడ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు వేలాదిగా పాల్గొని ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వరూపరాణి, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని సంఘటిత, అసంఘిటిత, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారానికి సిఐటియు పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించిందన్నారు. ఎపి పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.పోలినాయుడు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాదల, పోలినాయుడు

అన్యాక్రాంతమైన ఎస్సైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపాలి

వ్యకాస కృష్ణాజిల్లా కార్యదర్శి ఎం.రాజేష్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : దళితులు, ఇతర పేదలకు పంపిణీ చేసిన, సొసైటీలకు కేటాయించిన ఎస్సైన్డ్, అనాధీన భూములను పెద్దఎత్తున అక్రమించి అనుభవిస్తున్న బడాబాబులకు ఆ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం సరికాదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి ఎం.రాజేష్ అన్నారు. ఈ భూముల రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ వెంటనే

(మిగతా 6లో)

గురువులకు బదిలీల కష్టాలు

- దరఖాస్తుకు ఒక్కరోజే గడువు
- వెబ్ అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు
- ప్రత్యేక కేటగిరీ పత్రాలు అప్‌లోడ్ కాని వైనం
- దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు 2,671 మంది

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఉపాధ్యాయులను బదిలీ కష్టాలు వెన్నాడుతున్నాయి. ఈనెల 12,13 తేదీల్లో ప్రదర్శించాల్సిన ఖాళీ పోస్టుల జాబితా నేటికీ వెలువడలేదు. 14, 15, 16, 17 తేదీల్లో బదిలీకి దరఖాస్తు చేసుకోవాలి. మూడు రోజులు పూర్తయినా ఇప్పటికీ కొన్ని కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తులు అప్‌లోడ్ కాలేదు. దీనికి సాంకేతిక సమస్యలే ప్రధాన కారణంగా ఉంది. ప్రత్యేక కేటగిరీ ఉపాధ్యాయుల ధృవీకరణ పత్రాలు ఆన్‌లైన్లో అప్‌లోడ్‌కు అవకాశం ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో దరఖాస్తులకు ఒక్కరోజు మాత్రమే గడువు ఉండడంతో ఉపాధ్యాయుల్లో బదిలీల ఉత్కంఠత నెలకొంది.

ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్య, అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, ఖాళీల వివరాలు నేటికీ కొలిక్కి రాలేదు. బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవడానికి శనివారం చివరి రోజు కావడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 17నాటికి ఐదేళ్ల సర్వీసు నిండిన ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదేళ్లు నిండిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. ఉమ్మడి కష్ణాజిల్లాలో 10,645 మంది ఉపాధ్యాయులకుగాను ఇప్పటి వరకు 2,671 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న 498 మందితోపాటు 298 మంది హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న 104 మంది తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. రేషనలైజేషన్ కారణంగా ప్రాధమిక పాఠశాలల్లో 532 పోస్టులు అదనంగా ఉన్నాయి. బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయుల సర్వీసును బట్టి పాయింట్లు కేటాయిస్తారు. ఇవి వారు కోరుకున్న ప్రదేశానికి బదిలీ కావడానికి దోహదపడుతుంది. ఆన్‌లైన్ నమోదులో పుట్టినరోజు, ఉద్యోగంలో చేరిన రోజు తదితర అంశాలు పొరపాటుగా నమోదు కావడం కూడా కొంతమంది ఉపాధ్యాయులకు పాయింట్లలో హెచ్చుతగ్గులు వచ్చినట్లు చెబుతున్నారు. క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్లను మాన్యువల్‌గా బదిలీ చేస్తారు. ఉపాధ్యాయుల వెబ్ ఆప్షన్లను ఈనెల 27 నుంచి జనవరి 1వ తేదీ వరకు సమర్పించే అవకాశం ఉంది. ఏ పాఠశాలలో ఏ కేటగిరిలో ఎన్ని ఖాళీలున్నాయో ప్రకటించకపోవడంతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో బదిలీల గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

బదిలీల గడువు పొడిగించాలి

జె.లెనిన్‌బాబు, ఎ.సుందరయ్య, యుటిఎఫ్ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన ఖాళీ జాబితాను వెంటనే బహిర్గతం చేయాలి. పాయింట్ల కేటాయింపులో చోటుచేసుకున్న తప్పులు సవరించాలి. ప్రపరేన్షియల్ కేటగిరీ పోస్టుల సర్టిపికెట్లు వెబ్‌లో అప్‌లోడ్ కావడంలేదు. సాంకేతిక సమస్యలు సరిచేయాలి. ఈ సమస్యలను పరిష్కరించి బదిలీలకు గడువు పొడిగించాలి.

మిర్చి రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఎ.కొండూరు : మండలంలోని గొల్లమందుల తండాకు చెందిన మిర్చి రైతు బానోతు రమేష్ తాను సాగుచేసిన మిర్చి తోటకు క్రిమిసంహారక మందులు పిచికారి చేసే విషయంలో సూచనలు ఇచ్చి అతను పూర్తిగా నష్టపోయేలా చేసిన ఇండో ఫీల్ కంపెనీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పై తగు చర్యలు తీసుకొని నష్టపోయిన రమేష్ కు నష్టపరిహారం ఇప్పించాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఆళ్లమిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి ఆనందరావు లు డిమాండ్ చేశారు. శుక్రవారం వీరు గొల్లమందల తండా సమీపంలో రమేష్ సాగు చేసిన మిర్చి తోటను పరిశీలించారు. రైతు రమేష్ 70 సెంట్లు భూమిని కౌలుకు తీసుకొని మిర్చి పంటను సాగు చేశాడని ఇటీవల పైరు లేత రంగుకు మారడంతో ఇండో ఫీల్ కంపెనీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఆముదాల సతీష్ బాబు ను తీసుకువచ్చి అతనికి తోటను చూపించగా వివిధ కంపెనీలకు చెందిన పురుగు మందులు తోటకు పిచికారి చేయాలని ఆ మందుల పేర్లు రాసి ఇచ్చాడని అన్నారు. అతని సలహా మేరకు తోటకు పిచికారి చేశాడని పిచికారి చేసిన రెండో రోజే పూత రాలిపోయి తోట పసుపు రంగుకు మారిపోయిందని అన్నారు. ఈ విషయాన్ని రైతు ఇండో ఫీల్ అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ కు తెలియపరచగా సేల్స్ ఆఫీసర్ ను తీసుకొని వస్తానని చెప్పి నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు రాలేదని, ఇండో ఫిల్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ వల్లే రమేష్ కు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ విషయమై ఏ కొండూరు మండల వ్యవసాయ అధికారికి ఏ కొండూరు పోలీస్ స్టేషన్ లోను ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు బొమ్మిన శ్రీనివాసరావు గొల్లమందల సర్పంచ్ డి రాముడు బి వంశీకష్ణ బి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నూతన సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఏ కొండూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటకే నేరుగా అందిస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కుక్కిరిగడ్డ రక్షణ నిధి అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పు మాధవరం గ్రామంలో వెలుగులేటి వెంకట్రావు నాగమల్లేశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు వెలుగులేటి రామకష్ణారావు బురివిరాళంగా అందించిన16 సెంట్లు స్థలంలో నూతనంగా నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు, సర్పంచ్ కుక్కల వెంకట సీతమ్మ వైకుంఠరావు, ఎంపీటీసీ మారిపోగు అనూష, మహేష్ బాబు, జెడ్పిటిసి భూక్య గనియ, వెలేగు లేటి వెంకట రామకృష్ణారావు, కేసు బాబు, ఆకుల శ్రీనివాస్, కోట పుల్లారావు, సతీష్, చిమట రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు

సిఎంను కలిసిన రెడ్డిగూడెం జడ్‌పిటిసి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్సం జగన్మోహనరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ సారధ్యంలో రెడ్డిగూడెం మండలం మైలవరం నియోజకవర్గం సంక్షేమ అభివద్ధి పదంలో ముందుకు వెళ్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బలగాని తిరుపతి రావు, ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య, ఓబుళాపురం సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి,ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, తోటకూర రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు పట్టణంలోని విద్యుత్ కా ర్యాలయం ఎదురుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా షేక్ సత్తార్ కు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని నగదు, బంగారం, వస్తువులు, పరికరాలు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న నలుగు వ్యక్తులు ప్రాణాలతో బయట పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది. చేరుకుని మంటలు అదుపు చేశారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ పెద్ద ముఠా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కార్మికులకు సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ముఠా సభ్యులు ,ఐరన్ స్టీల్ అధినేత రాజేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ సాంబశివరావు, మస్తాన్, కృపారావు, భండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నందిగామ మండలంలోని రాఘవాపురం గ్రామంలో సియస్ఐ. డీనరీ చర్చి ఆవరణలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ పెసరమల్లి సురేష్, సొసైటీ అధ్యక్షులు స్టాలిన్ పాల్గొన్నారు .

బాలాజీ గిఫ్ట్‌వరల్డ్ ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక వన్‌టౌన్ జెండా చెట్టు రోడ్డులో బాలాజీ గిఫ్ట్ వరల్డ్ షాప్ ప్రారంభమైంది. గురువారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నబాబు పాల్గొని గౌరవపూర్వకంగా తొలి కొనుగోలు చేశారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పలువురు ప్రముఖులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు.

‘విజ్ఞాన్’లో స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో రెండు రోజులపాటు జరగనున్న స్పోర్ట్స్ మీట్-2022 ను స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడా జ్యోతిని పట్టణ ప్రధాన వీధుల గుండా త్రిప్పి క్రీడా ప్రాంగణానికి చేర్చారు. ఈ సందర్భంగా సుధారాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఎన్‌సిసి, క్రీడలు వంటి రంగాలను చదువుతో పాటూ అదనపు అర్హతగా ఉంచుకోవాలని అన్నారు. గెలిచిన వారు గర్వించకుండా, ఓడినవారు కృంగిపోకుండా అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఆటలలో కబడ్డీ , ఖో ఖో, టెన్నికాయిట్, రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్, స్కిప్పింగ్ మొదలగు సుమారు 10 రకాల ఆటలను బాలబాలికలకు విడి విడిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ సుధీష్ , ఎన్‌సిసి ఆఫీసర్ పి శ్రీనివాస రెడ్డి, పి ఇ టీ అజిత్ మియా, ఉపాధ్యాయులు కిరణ్, హరీష్, మహమూద్ బాషా, పద్మజన్, నజీర్, సీతారామయ్య, రాము, ప్రభాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో గడ్డిపర్తి బిక్షం ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అగ్నికి ఆహుతి అయిన ఇల్లును పరిశీలించి బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను, వారికి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన సుధీర్

21 నుంచి కెబిఎన్‌లో ‘మ్యాథోఫిలియా - 2022’

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలో గల కాకరపర్తి భావనారాయణ (కెబిఎన్) కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథ్‌మెటిక్స్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21, 22 తేదీల్లో ‘మ్యాథోఫిలియా - 2022’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల పాలకవర్గ కార్యాలయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీనివాసు మాట్లాడుతూ గణితశాస్త్రం పట్ల విద్యార్థులకు ఉన్న భయాందోళనలను పోగొట్టడానికి, విద్యార్థులను ఈ విభాగానికి ఆకర్షించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కమిటీ ప్రముఖులు చిట్టూరి ఆనందసుధాకర్, గోళ్ల బాబావిజయకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 3, 6,10, 26 వార్డులలోని 19 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్లు కాశీ అనురాధ కిషోర్, పాకలపాటి సుందరమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉచిత ఆన్‌లైన్ సౌకర్యం

ప్రజాశక్తి-నందిగామ : ఉపాధ్యాయులు బదిలీ కౌన్సింగ్ లో యుటిఎఫ్ నందిగామ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఉచిత సౌకర్యం కల్పించారు. పలువురు ఉపాధ్యాయులు యుటిఎఫ్ కార్యాలయంలో కౌన్సింగ్ ఆన్ లైన్లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బదిలీలు ఆన్లైన్లో చేయించుకొనుటకు 17 వ తేదీ వరకు ఉందని తెలిపారు. యుటిఎఫ్ నందిగామ ప్రాంతీయ కార్యాలయం, రైతు పేటలో సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది న్నర గంటల వరకు ఉపాధ్యాయులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ మహేశ్వర వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు జక్కనాచార్యులు, మేదరమెట్ల కోటేశ్వరరావు, పొదిలి విజయలక్ష్మీ, దేవర శ్రీనివాసరావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలిబ్ షాహీద్ దర్గాను దర్శించుకున్న రుద్రరాజు

ప్రజాశక్తి - భవానీపురం : మైనార్టీల సంక్షేమం కోసం జగన్ చేసింది శూన్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. శుక్రవారం భవానీపురంలో గల 450 ఏళ్ళ చరిత్ర కలిగిన హజరత్ సయ్యద్ గాలిబ్ షాహీద్ దర్గాను పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సందర్శించి, స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ కుటుంబం కోసం మతగురువులతో ప్రతేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో హయాంలో బిసిలు మరింత వెనుకబాటు : టిడిపి

ప్రజాశక్తి-విజయవాడ

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలు మరింత వెనకబాటుకు గురయ్యారని టిడిపి పార్లమెంట్ కార్యదర్శి, మాజీ ఫ్లోర్‌లీడర్ కొట్టేటి హనుమంతురావు అన్నారు. టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయాల్సిన మంత్రులు సిఎం జగన్మోహన్‌రెడ్డికి భజన చేస్తూ ఆయన తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌కె కరిముల్లా, దోమ గుంట రవి తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన అభిమాని కల

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : మైలవరం రెడ్డిగూడెం మండలం అన్నేరావు పేట, సీతారాంపురం గ్రామానికి చెందిన మిద్దె సుధీర్(చిన్నబ్బాయి) ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ మీద అభిమానంతో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని 2015 నుండి తల వెంట్రుకలు తీయకుండా నిరీక్షించి పెంచుకున్నాడు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని కలిసి మొక్కు తీర్చుకుంటానని ముడున్నర సంవత్సరాలుగా తలవెంట్రుకలు తీయకుండా అలాగే ఉంచాడు. ఈవిషయాన్ని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తెలిపారు.ముఖ్యమంత్రి వెంటనే సుధీర్‌ను పిలిచి యోగ,క్షేమాలు తెలుసుకొని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గంపలగూడెం : గంపలగూడెం-తోట మాలలో ఇటీవల మతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని కూరపాటి దేవ సరోజినీ భర్త ఎన్. సత్యవర్ధన ప్రసాద్ కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి పరామర్శించారు. ప్రసాద్ మరణ ఉదంతాన్ని, కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల పూర్వ కార్యదర్శి కూరపాటి రత్నకుమార్, ప్రజా సంఘాల నాయకులు, గద్దల ఆదాం, వైసిపి నాయకులు కుంభగిరి రవీంద్ర మోదుగు రవీంద్ర , మేరుగు రంజిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దిరిశం పద్మజ్యోతి

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి : టిడిపి

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలం వెల్దిపాడు, తరిగొప్పల గ్రామాల్లో క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ ల సహకారంతో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్సీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చుల అర్జునుడు

పెదపారుపూడిలో

పాల్గొని ప్రజలకు సమస్యలు వివరించారు. గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రానం హరిబాబు నాయుడు మాట్లాడారు. గన్నవరంలో నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా మళ్ళీ రెపరెపలాడుతుందన్నారు. మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరావు, రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చెన్నాబోయిన శివయ్య, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు మొవ్వ వెంకటేశ్వరరావు, మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం,క్లస్టర్ మజ్జిగ నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిల నాగేశ్వరరావు, సిరివాడ గ్రామ అధ్యక్షుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కషి చేయాలని ఉల్లి పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి విఠల్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి విటల్ రావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెదపారుపూడి : మండలంలోని నాగాపురం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిరసన కార్యక్రమం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. టిడిపి పామర్రు నియోజకవర్గ

ఉంగుటూరులో

ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి కలపాల కిషోర్, టిడిపి జిల్లా నాయకుడు చాట్ల రమేష్ బాబు, నాయకులు సజ్జ శివ, గుండపనేని స్వామి, నాగదేసి విజయ ప్రకాష్, కనుమూరి ఈశ్వరరావు, వీరంకి శ్రీనివాసరావు, నత్త చిట్టి బాబు, ఉప్పులేటి ప్రేమయ్య, ఇలపర్తి పండు, తదితరులు పాల్గొన్నారు.

తల్లీ కొడుకులను కాపాడిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి-కోడూరు

జీవితంపై విరక్తి చెంది తనువు చాలించడానికి పాలకాయతిప్ప బీచ్ వద్దకు వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతున్న తల్లి, కుమారుడిని కాపాడిన సంఘటన మండల పరిధిలోని పాలకాయతిప్ప బీచ్ వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం చెందిన కోగంటి వెంకటేశ్వర సుబ్బలక్ష్మి ఆమె కుమారుడు కోగంటి వెంకట శ్రీరామచంద్రమూర్తి ఇద్దరూ కూడా బీచ్ వద్ద నుండి సాగర సంగమం వైపునకు అనుమానాస్పదంగా వెళ్లడంతో అటువైపుగా గస్తీ నిర్వహిస్తున్న స్థానిక మెరైన్ పోలీసులు గమనించారు. వారిని వివరాలు అడగ్గా తమను కుటుంబ సభ్యులు, సొంత బంధువులు కూడా పట్టించుకోవడం లేదనీ, అందుకే జీవితంపై విరక్తితో సాగర సంగమం వద్ద ఆత్మహత్య చేసుకుందామని వచ్చామని కన్నీటి పర్యంతమవుతూ చెప్పారని మెరైన్ పోలీసులు తెలిపారు. మెరైన్ కానిస్టేబుల్ తోట శ్రీనివాసరావు, హోంగార్డు బోసు బాబు వారిని గమనించి వివరాలు అడగడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. వారిద్దరికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ ఆంజనేయులకు అప్పగించారు. జరిగిన సంఘటనను ఏఎస్ఐ ఆంజనేయులు ఉన్నతాధికారులకు తెలియజేయగా వారిద్దరినీ కూడా చల్లపల్లిలోని వృద్ధాశ్రమానికి పంపించాలని తెలియజేయడంతో, తల్లి , కుమారుడ్ని స్థానిక పోలీస్ స్టేషన్లో సిబ్బంది చల్లపల్లి తీసుకుని వెళ్లి వద్ధాశ్రమంలో అప్పచెప్పారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ విషయాన్ని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేస్తామని, బంధువులు వచ్చేవరకు కూడా వారిని అక్కడ ఉంచమని తెలిపినట్లు ఏఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను కాపాడిన మెరైన్ పోలీసులను మెరైన్ సీఐ వల్లభనేని పవన్ కిషోర్, స్థానిక ఏఎస్ఐ ఆంజనేయులు అభినందించారు.

వైసిపి ఆధీనంలో వక్ఫ్ భూములు : టిడిపి

కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దోచేస్తుంటే మచిలీపట్నంలో వైసీపీ నాయకులు వక్ఫ్ ఆస్తులను దోచేస్తున్నారని మచిలీపట్టణం తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఆరోపించారు. మచిలీపట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మైనారిటీ నాయకులు మాట్లాడారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం వక్ఫ్ ఆస్తుల సర్వే చేపడుతుంటే మచిలీపట్నంలో వక్ఫ్ ఆస్తుల సర్వే చేయకుండా వైసీపీ మైనారిటీ నాయకులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఫరీద్ బాబా దర్గా కు చెందిన 30 ఎకరాలు, మల్కపట్నం మసీదు కు చెందిన 35 సెంట్లు స్థలం, ఇనకుదురు పోలీస్ స్టేషన్ వెనుక గల 690 గజాలు స్థలం వైసీపీ నాయకుల కబంద హస్తాల్లో చిక్కుకుని వుందన్నారు.

నిరుద్యోగాన్ని పెంచుతున్న కేంద్రం : సిఐటియు

ప్రజాశక్తి..గన్నవరం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో నానాటికీ పేదరికాన్ని పెంచుతోందని సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి విమర్శించారు. గన్నవరంలోని సిఐటియు కార్యాలయంలో ఈనెల 18, 19 తేదీల్లో గన్నవరంలో జరగనున్న సిఐటియు కృష్ణాజిల్లా మహాసభల జయప్రదానికి గాను కార్మిక

హనుమాన్‌జంక్షన్‌లో

సంఘాలతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక అభివృద్ధి 8 నుంచి నాలుగు శాతానికి పడిపోయిందని విమర్శించారు. గతేడాది 68 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు పెరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.7500 నగదు,10 కేజీల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశామని అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని, ఉపాధి లేక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ క్రమంలో జరుగుతున్న జిల్లా మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. 18న జరిగే బహిరంగ సభలో ప్రతి గ్రామం నుండి కార్మికులు పాల్గొనేలా నాయకులకు కృషి చేయాలని కోరారు. సిఐటియు గన్నవరం మండల కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో పోరాటాలు పెద్ద ఎత్తున పోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పిల్లి మహేష్, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి సిఐటియు ర్యాలీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

ఈనెల 18 నుంచి గన్నవరంలో జరగబోయే సిఐటియు కష్ణాజిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్లలో నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు

గన్నవరంలో

మాట్లాడుతూ 18న మధ్యాహ్నం మూడు గంటలకు గన్నవరం బస్టాండ్ నుంచి కార్మికుల ప్రదర్శన అనంతరం గన్నవరం తీన్ మూర్తి చౌక్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. హనుమాన్ జంక్షన్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్ కూడలిలో సభ జరిగింది. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో హరిబాబు, గ్రామపంచాయతీ కార్మికుల నాయకుడు బంగారు బాబు, హమాలీ కార్మికుల నాయకులు పెద్దిరాజు, దాసరి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** సిఐటియు కష్ణాజిల్లా 11వ మహాసభకు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పట్టణ ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ ఉపాధ్యక్షులు రేపానికొండ, హఫీజా తదితరులు పాల్గొన్నారు.

25న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

కోడూరు : టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో 14వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఈనెల 25న సాయంత్రం 5 గంటలకు కోడూరులోని 5వ వార్డులో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టిఎస్ఆర్ గ్రూప్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు స్వగహం వద్ద నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కోడూరులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తిరుపతి శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు వాక్యోపదేశకులుగా బ్రదర్ డబ్ల్యూసీఎం కిరణ్ పాల్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. బ్రదర్ ఏఆర్ స్టీవెన్సన్ సంగీతం తోపాటు మ్యూజికల్ నైట్, బలమైన సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, యూత్ కేక్ కట్టింగ్, మరెన్నో కార్యక్రమాలు ఉంటాయని శ్రీనివాసరావు వివరించారు. సభాధ్యక్షులుగా ఎఐసిసి (క్రిస్టియన్ సంస్థ) జాతీయ ప్రధాన కార్యదర్శి కోట కరుణ కుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ఏటేటా క్రిస్టమస్ పండుగ రోజు సాయంత్రం ఈ వేడుకలు జరగడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా శుక్రవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ మహిళా వివక్షతకు వ్యతిరేకంగా గ్రామాల్లో నినాదాలు చేయడం, మైక్‌లో చెప్పడం, కొవోత్తులతో ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివక్ష, భయం లేకుండా గౌరవ ప్రదమైన జీవితాలు గడిపే విధంగా కార్యక్రమాలు చేయడం ద్వారా లింగ వివక్షతను నిర్మూలించొచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎం.సాంబశివరావు, విఒలు, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన అవసరం

గన్నవరం : ఉంగుటూరు మండల పరిషత్ సభ మందిరంలో తల్లీ పిల్లల పోషణ-రక్తహీనతనివారణపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. పిహెచ్‌సి కె.ప్రసన్న రాణి మాట్లాడుతూ రక్త హీనత ఉందని గుర్తించడం వల్ల నివారణ చర్యలు చేపట్టవచ్చునన్నారు. గోళ్లు, చేతులు పాలి పోయి తెల్లగా ఉండటం, కన్ను రెప్పల లోపలి భాగం , నాలుక పాలి పోయి తెల్లగా ఉంటుందన్నారు. హెల్త్ సూపర్ వైజర్ దయామణి, ఎ.ఎన్.ఎం సి.హెచ్ శ్రీ లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బుక్ కీపర్లు, సిసిలు పాల్గొన్నారు.

జామ తోటలను పరిశీలించిన శాస్త్రవేత్త

మోపిదేవి : మండల కేంద్రం మోపిదేవిశివారు రావివారిపాలెం గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి జామ, మిర్చి తోటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుఈగలతో జామ తోటల్లో దిగుబడి, నాణ్యత తగ్గుతుందన్నారు. నివారణకు ఐదు శాతం వేపనూనె ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. మిథైల్ యుజనాల్ ఎర్రను వినియోగించుకోవాలన్నారు. పండు ఈగ తల్లి పురుగు ఉధృతిని అదుపు చేయొచ్చునన్నారు. జామ తోటలో సూక్ష్మధాతు లోప నివారణకు అగ్రోమెన్ మార్ఫ్ లీటరు నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

బస్సు ప్రయాణీకులకు బహుమతులు

అవనిగడ్డ : ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి అవనిగడ్డ-మచిలీపట్నం అవనిగడ్డ-గుడివాడ రూట్లలో నడపబడుతున్న బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ద్వారా నలుగురు వ్యక్తులకు బహుమతులు అందజేసినట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. శుక్రవారం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో డిసెంబర్ ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు గిఫ్ట్ బాక్స్ నుండి వచ్చిన టికెట్లను మంగళవారం డ్రా తీయగా ఇందులో మచిలీపట్నం రూట్‌లో ఇద్దరు, గుడివాడ రూట్‌లో ఇద్దరు ప్రయాణికులకు బహుమతులు లభించినట్లు చెప్పారు. వీరికి హరి ఆప్టికల్స్ అధినేత ఎ.హరి సౌజన్యంతో బహుమతులు అందజేశారు. మచిలీపట్నం రూట్ లో మొదటి బహుమతి బి.శ్రావణి, రెండో బహుమతి వై.పద్మకు లభించింది. గుడివాడ రూట్‌లో మొదటి బహుమతి వీఆర్కే రావు, రెండో బహుమతి వి.అన్నపూర్ణకు లభించింది. ఈ కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

మోసం చేయటమే జగన్ నైజం : రావి

గుడివాడ : ప్రజలతో పాటు వ్యాపారుస్తులను సిఎం జగన్ మోసం చేస్తున్నారని టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డు నుండి నాగవరప్పాడు వరకు ఆయన పర్యటించారు. వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్‌తో కలిసి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పర్యటించి తెలుసుకున్నారు. పలువురు వ్యాపారులు ప్రభుత్వంపై వ్యతిరేకతగా ఉన్నారని రావి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరివీధి సుబ్బారావు, వ్యాపారుస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

నాగాయలంక : మండల కేంద్రమైన నాగాయలంకలో స్థానిక మారుతి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఆదివారం సుదర్శ మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండవ సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సౌజన్యంతో గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తలసిల రఘు శేఖర్, కనిగంటి నారాయణ తెలిపారు.

విద్యుత్ పొదుపుపై కరపత్రం విడుదల

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సంద ర్భంగా డా. నార్ల తాత రావు థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ పొదుపుపై కరపత్రాలను చీఫ్ ఇంజనీర్ పి. అశోక్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలంటే మనం ఇప్పటి నుంచే ఇంధనం పొదుపుగా వాడుకోవాలన్నారు. అవసరమైన చోట మాత్రమే లైట్లు, ఫ్యాన్లు, ఇతర ఎలక్ట్రిక్ ఉపకరణాలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి. రాజా రావు, పర్యవేక్షక ఇంజనీర్ పరిపాలన, టి. సుబ్బారావు.పర్యవేక్షక ఇంజనీర్ బొగ్గు సంభాళింపు విభాగం, యు. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బికెల ద్వారా ధాన్యం గ్రేడ్ -ఏ రకానికి క్వింటాకు మద్దతు ధర రూ.2060 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐలపోగు రమ రాంబాబు, నాయకులు మహమ్మద్ మస్తాన్, పాములపాటి రమేష్ పాల్గొన్నారు .

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గరికపాడు కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటసుబ్బయ్య, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ రాజశేఖర్, డాక్టర్ కె లక్ష్మీ కళ, డాక్టర్ ఎం రాజనర్సింహలు జగ్గయ్యపేట నందిగామ పెనుగంచిప్రోలు మండలాల్లోని శుక్రవారం పర్యటించి పత్తి, మిరప, మొక్కజొన్న, పసుపు, బంతి, బెండ, శనగ పంటలను పరిశీలించారు. పత్తి పంట 125 రోజుల వ్యవధిలో ఉండి గులాబీ రంగు పురుగు ఉదతంగా ఉందని దీని నివారణగాను సైఫర్ మెత్రిన్ 5 ఇ సి 1 లీటర్ నీటికి కలిపి పిసికారి చేసుకోవాలని కోరారు. మిరప, మొక్కజొన్న, పసుపు, బంతి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచన చేశారు.

రిజర్వేషన్లు వర్తించవని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో మండల కెవిపిఎస్ అధ్యక్షులు బూతపల్లి బిక్షం అధ్యక్షతన క్రైస్తవ మతాన్ని ఆరాధించే దళితులు, ముస్లింల కు రిజర్వేషన్లు అమలు కావని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం(ఏపిడికెఎస్)సీఎస్ఐ చర్చ్ పెద్దలు, ఎంఆర్పిఎస్, గిరిజన, సిఐటియు, బిఎస్,పి అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా చర్చించి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి నటరాజు, పాస్టర్ యం పాలరాజు, డప్పుకళాకారులసంఘం నాయుకులు గుడేటిఆదామ్, కొలకిపోగు నాగేశ్వరరావు, యంఆర్పిఎస్ కె.ఎంకన్న, బిఎస్పి వి.కరుణాకర్, చిలకా నాగేశ్వరరావు, అంబేద్కర్ సంక్షేమ సంఘం పి.యేసోబు, సిఐటియు నాయుకులు ఆర్.వెంకటట్, గిరిజన సంఘం ఎల్ చంప్లానాయక్ మొదలగ నాయుకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి. నటరాజు

ఉద్యమ విస్తరణకు కృషి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు పిలుపు
- ఘనంగా ముగిసిన ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ

మాట్లాడుతున్న కె.ధనలక్ష్మి

మాట్లాడుతున్న డివి కృష్ణ, సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్

దేశవ్యాప్తంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమ విస్తరణకు కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. వన్‌టౌన్‌లోని శ్రీలక్ష్మీనగర్ (మాడపాటి క్లబ్)లో రెండు రోజులపాటు జరిగిన సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ శుక్రవారం విజయవంతంగా ముగిసింది. నర్సింగరావు ముగింపోపన్యాసం చేస్తూ ఆయా రంగాల్లోని ఉద్యోగులు, కార్మికులు పని ప్రదేశాలు, నివాస ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకొని నిరంతరం వారి సమస్యలపై పని చేస్తూ ఉద్యమాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సిఐటియు శ్రేణులపై ఉందన్నారు. కార్మిక సమస్యలపై నిబద్ధతగా సిఐటియు పోరాడుతోందని బలమైన విశ్వాసం కార్మికుల్లో ఉందన్నారు. దేశంలో బిజెపి మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగులు, కార్మికుల సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అవే విధానాలను రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా అనుసరిస్తూ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందన్నారు. ముఠా, రిక్షా, సిటీ బస్ వర్కర్స్ యూనియన్లు విజయవాడలో బలంగా ఉండేవని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య అనైక్యతను పెంచుతోందన్నారు. ఉద్యోగ, కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే ఇటువంటి విధానాలను ఎదుర్కోగలమన్నారు.

శ్రామిక మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి
సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి

మహాసభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రామిక మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను వేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లు, కీలకరంగాల్లో పని చేసే వారి సమస్యలపై నిరంతరం కృషి చేయాలన్నారు. డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు సౌహార్ద్ర సందేశమిస్తూ సిఐటియు ఉద్యమ విస్తరణకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తోందని విమర్శించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి డివైఎఫ్ఐ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. చర్చలపై 40 మంది మాట్లాడారు. ఎ.వెంకటేశ్వరరావు, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, ఎన్‌సిహెచ్.సుప్రజ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభలో తొలుత సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడారు.

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తిరిగి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ ఎన్నిక
- ఆఫీస్ బేరర్లుగా 18 మంది

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నూతన కౌన్సిల్ 80 మందితో ఏర్పడింది. జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్ శ్రీనివాస్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ వన్‌టౌన్లో రెండు రోజులపాటు జరిగిన సిఐటియు జిల్లా మహాసభ చివరి రోజున నూతన కమిటీని ఎన్నుకున్నారు. 80 మందితో నూతన కౌన్సిల్ ఏర్పాటైంది. 45 మందితో నూతన కమిటీ, 18 మందితో ఆఫీసు బేరర్ల ఎన్నిక జరిగాయి. జిల్లా కేంద్రం నుంచి ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, డివి.కృష్ణ, పిల్లి నరసింహారావు, ఎన్.సిహెచ్.సుప్రజ, ఎ.కమల, ఎం.శ్రీనివాస్, ఎం సీతారాములు, కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్, ఎం.మహేష్, ఎన్.కోటబాబు, ఇవి.నారాయణ, కె గోపాల్, బి వెంకటేశ్వరరావు, సిహెచ్ సుధాకర్, టి.గజలక్ష్మీతోపాటు మరొకరికి కో-ఆప్షన్‌గా ఏకగ్రీవంగా ఆఫీసు బేరర్లుగా ఎన్నికయ్యారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్‌గా

ఎ.కమల తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు డివి.కృష్ణ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

60 వేల మంది భవానీల రాక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గమ్మ అమ్మవారి భవానీ దీక్షా విరమణ మహోత్సవాలు రెండో రోజు శుక్రవారం భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. ఈనెల 15 తేదీ గురువారం నుండి 19వ తేదీ వరకూ (ఐదు రోజుల పాటు) అత్యంత వైభవోపేతంగా జరుగనున్న భవానీ దీక్షల విరమణ రెండో రోజు శుక్రవారం 60 వేల మంది భవానీలు విజయవాడ నగరానికి చేరుకుని గిరిప్రదక్షిణ అనంతరం దుర్గమ్మను తెల్లవారుజాము 3 గంటల నుంచే అమ్మవారిని దర్శించుకుని హోమగుండంలో మొక్కలు తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. పెద్ద సంఖ్యలో వచ్చే భవానీ భక్తుల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన నేపథ్యంలో భవానీ దీక్షల మాల విరమణకు వచ్చే భవానీలు దుర్గగుడి టోల్ గేట్ నుండి గిరి ప్రదక్షిణ ప్రారంభించి కుమ్మరిపాలెం, విద్యాధరపురం, కబేళా రోడ్డు మీదుగా మిల్క్ ప్రాజెక్ట్, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి గుండా దేవాలయానికి చేరుకుంటున్నారు. అనంతరం క్యూ మార్గం ఘాట్ రోడ్డు ద్వారా కొండపైకి చేరుకుని దుర్గమ్మను దర్శించుకుని, మెట్ల మార్గం ద్వారా మహామండపం వైపుకు చేరుకుంటున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన మూడు హోమగుండాల్లో నేతి కొబ్బరి కాయలను వేసి తమ తమ మొక్కుబడులను తీర్చుకుంటున్నారు. అనంతరం దేవస్థానం వారు ఏర్పాటుచేసిన భోజనాల్లో పలువురు పాల్గొంటున్నారు. రూ.100, 300, 500ల దర్శన టికెట్లు ద్వారా సుమారు రూ. 9 లక్షలు ఆదాయం రాగా, మూడు లక్షల ఇరవై వేల లడ్డూలు భక్తులు కొనుగోలు చేయగా, సుమారు 18 వేల మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు ఆలయ అధికారులు వివరించారు.

భవానీదీక్ష విరమణ సందర్భంగా పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన నగర కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : భవానీదీక్ష విరమణకు విచ్చేసిన యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్షేత్ర స్థాయిలో అధికారులతో కలసి శనీశ్వర స్వామి ఆలయం దగ్గర పారిశుధ్య కార్మికుల విధులను పర్యవేక్షించి వారి మస్తరు విధానాన్ని పరిశీలించారు. అనంతరం భవానీదీక్ష విరమణ సంబంధించి భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ప్రాంతాలను మరింత పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. సీతమ్మవారిపాదాలు, శనీశ్వర స్వామి ఆలయం, భవానిపురం పున్నమిఘాట్ పలు స్నానఘాట్లు, కెనాల్ రోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. భవానీదీక్ష విరమణ సంబందించి పారిశుధ్య పనులు నిర్వహించు 3 షిఫ్ట్ లలో 24 గంటలు అందుబాటులో కార్మికులను ఉంచాలని, మరుగుదొడ్లు , ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూ లైన్ లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మంచినీటి పాయింట్ లను పరిశీలించి నిరంతరం ప్రజలకు తాగునీరు అందు బాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ ఎం.డి, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి.చంద్ర శేఖర్, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాస్, మరియు ఇతర అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణిఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

కొత్తస్టేషన్ నుండి కూత ఎప్పుడో?

బందరులో రూ.25 కోట్లతో రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

బందరు రైల్వేస్టేషన్లో నిర్మాణ, అభివృద్ధి పనులు పూర్తయినా కొత్తస్టేషన్ స్టేషన్ నుండి రైలు ఇప్పటికీ కూతపెట్టలేదంటూ స్థానికులు విమర్శిస్తున్నారు.. 2020 నవంబర్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న రైల్వేస్టేషన్ సమీపంలోని బందరు కోట రోడ్డు దాటి రైల్వేట్రాక్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ జాప్యం కావటంతో పనులు కూడా ఆలస్యమయ్యాయి. నిర్మాణం పూర్తి చేసుకున్నా ప్రారంభానికి నోచుకోలేకపోవటంపై పలు విమర్శలున్నాయి. నిర్వహణా లోపంతో ప్రారంభానికి ముందే ప్రధాన స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరినట్లు చూపరులకు కనిపిస్తూ ఉండటం గమనార్హం. బ్రిటీష్ పాలన నుంచి రైలు సౌకర్యం పొందిన మచిలీపట్నం స్టేషన్ ఆధునిక హంగులు సమకూర్చుకుంది. దాదాపు రూ.25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ప్రధాన భవనంతో పాటు రెండు ప్లాట్‌ఫారాలు, ఫుట్ బ్రిడ్జి నిర్మాణం, రైల్వే ట్రాకుల అభివృద్ధి, సివిల్, ఎలక్ట్రికల్ పనులు పూర్తయ్యాయి. పనులన్నీ రెండు నెలల్లో పూర్తిచేసి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించేందుకు రైల్వే శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారని గత నాలుగు నెలలుగా రైల్వే వర్గాలు చెబుతున్నాయి. పెద్ద నగరాల రైల్వే స్టేషన్లకు ధీటుగా దీనిని తీర్చిదిద్దారు. ఆధునిక హంగులు కూడా అద్దారు. 1906లోనే బందరులో రైల్వే వ్యవస్థ ప్రారంభించి రాకపోకలు సాగించిన పాత రైల్వేస్టేషన్ స్థానంలోనే ప్రారంభానికి సిద్ధమైన రైల్వేస్టేషన్ ప్రస్తుతం నూతన భవన నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. అప్పటి బ్రిటీష్ పాలకులు పోర్టు సరుకుల రవాణా కోసం పెంకుటింట్లో రైల్వేస్టేషన్ను ఏర్పాటు చేశారు. శిథిలావస్థకు చేరిన పెంకుటిల్లు స్టేషన్ను వదిలి 1980లో పోర్టు రోడ్డు సమీపంలో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి రైల్వేస్టేషన్‌ను అక్కడ నుండి కొనసాగించారు. అప్పటి నుంచి దాదాపు 42 సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ ఇదే ప్రాంతంలో కొనసాగుతోంది. ఇప్పుడు కూల్చిన పాత పెంకుటిల్లు స్టేషను ప్రాంతంలోనే నూతన భవనం నిర్మించారు. గతంలో ఈ ప్రాంతం నిరుపయోగం ఉండేది. ప్రస్తుతం నూతన రైల్వేస్టేషన్ భవనం నిర్మాణం పనులు దాదాపు పూర్తయ్యాయి. ప్రస్తుతం పోర్టు రోడ్డుకు ఆవల నూతనంగా నిర్మించిన రైల్వేట్రాక్ వద్ద గూడ్స్ రవాణాకు సంబంధించి ఎగుమతి, దిగుమతి పనులు నిర్వహిస్తున్నారు. మరి నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ నుంచి రైలు కూత పెట్టేది ఎప్పుడో వేచి చూడాల్సి ఉంది.

ఆక్యుప్రెజర్‌తో వ్యాధులను నివారించొచ్చు

ఇండియన్ ఓం కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ

ప్రజాశక్తి - పెనమలూరు

ఆక్యుప్రెజర్, ఆక్యుపంక్చర్‌తో వ్యాధులను అరికట్టొచ్చునని ఇండియన్ ఓం కళాశాల ప్రిన్సిపల్ మాకాల సత్యనారాయణ అన్నారు. ఆక్యుపంక్చర్‌తో వ్యాధులను అరికట్టే విధానంపై గత ఏడు రోజులుగా అశోక్‌నగర్‌లోని ఇండియన్ ఓం కళాశాలలో ఇస్తున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆక్యుపంక్చర్ ద్వారా శక్తిని ప్రేరేపించొచ్చునన్నారు. ఎలాంటి మందులు వాడకుండా ఎవరి రుగ్మతలను వారే నయం చేసుకోవచ్చునన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆరోగ్య విధానంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ఈ విధానంపై ప్రతినెలా 7 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, సర్జరీలను నివారించుకోవాలనుకునే వారు సెల్ : 9000347369ను సంప్రదించాలని కోరారు.

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసిన సత్యనారాయణ

విద్యార్థిని అభినందిస్తున్న విసి ఆచార్య కె.బి.చంద్రశేఖర్

రిపబ్లిక్ డే వేడుకలకు కెఆర్‌యు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఇంజనీరింగ్ క్యాంపస్ విద్యార్థి బచ్చు గోపి ఎంపికైనట్లు వర్శిటీ ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బాబు రెడ్డి తెలిపారు. జనవరి 26న జరిగే పెరేడ్ లో పాల్గొనేందుకు జరిగిన ఎంపికల్లో భాగంగా ఈసారి గుజరాత్లోని ఆనందులో వల్లభ విద్యానగర్ సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు వెస్ట్ జోన్ సెలక్షన్స్‌లో పడ్డ కఠోర శ్రమ, రాటుదేలిన శిక్షణ వల్ల వచ్చిన గుర్తింపు కారణంగా గోపి దీనికి ఎంపికయ్యాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు వర్శిటీ ఉపకులపతి ఆచార్య కె.బి.చంద్రశేఖర్ గోపిని అభినందించారు. ఆయనతోపాటు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బాబురెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న గుంటూరు శ్రీనివాస్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెనమలూరు

మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని యునిసెఫ్ కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ గుంటూరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెనమలూరులో జరిగిన మహిళలపై జరిగే హింస వ్యతిరేక పక్షోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లింగ వివక్షతను సమూలంగా నిర్మూలించడానికి వివిఒల సమిష్టి కృషి అవసరమన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరి కృషి అవసరమన్నారు. 12 నుండి 18 సంవత్సరాల కిషోర బాలికలు ఎనీమియ నిర్మూలనకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎపిఎం డి.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామదర్శిని : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామ దర్శిని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష పేర్కొన్నారు. గ్రామాల సందర్శనలో అధికారుల దృష్టికి వచ్చిన దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించినప్పుడు అధికారులు జీవితం ధన్యమవుతుందన్నారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో గ్రామదర్శిని ప్రత్యేకాధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు రెండు విడతలుగా గ్రామ దర్శిని నిర్వహించి 150 గ్రామాలు కవర్ చేశామన్నారు. మొదటి విడత గత అక్టోబర్ 14న నిర్వహించిన గ్రామదర్శినిలో వివిధ శాఖలకు సంబంధించిన 1,603 సమస్యలు అధికారులు గుర్తించగా వాటిల్లో 381 వివిధ శాఖల వద్ద పెండింగ్ ఉన్నాయన్నారు. రెండో విడత గత నవంబర్ 19న నిర్వహించిన గ్రామదర్శినిలో 1465 సమస్యలు గుర్తించగా వాటిల్లో 1170 పెండింగ్ ఉన్నాయని వివరించారు. పెండింగ్ సమస్యల్లో పంచాయతీ, అంగన్వాడీ, గృహ నిర్మాణం,పాఠశాల విద్యకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, డిపిఒ నాగేశ్వర నాయక్, ఆర్‌డిఒలు ఐ.కిషోర్, పద్మావతి, విజయకుమార్, డ్వామా పిడి జి.వి.సూర్యనారాయణ, ముడా విసి నారాయణరెడ్డి, డిఇఒ తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మొవ్వ

మాండూస్ తుఫాన్‌తో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మొవ్వ మండల పరిధిలోని వేములమడ రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం ఎపి రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శీలం నారాయణరావు మాట్లాడుతూ అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో యుద్ధ ప్రాతిపదికన పర్యటనలు చేసి, నష్టం అంచనాలను సేకరించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రైతులకు ప్రభుత్వ అధికారులు సహకరించకపోయినా, బ్యాంకులు రుణాలు ఇవ్వకపోయినా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలను రైతులు సాగుచేశారన్నారు. అన్నదాతలకు తుఫాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఎకరాకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలనీ, రెండో పంటకు అవసరమైన పెసలు, మినుము విత్తనాలను ఉచితంగా అందించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైతు భరోసా కేంద్రం అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్రహ్మణ్యం, వి.రామకృష్ణయ్య, ఎస్వీ ప్రకాశరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఎం.అర్జునరావు, వద్దే వెంకటేశ్వరరావు, కుంపటి కోటేశ్వరరావు, మురాల నాంచారయ్య, సిహెచ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న రైతులు, కౌలు రైతులు

పేదలకు వైద్య సేవలు అవసరం

ప్రజాశక్తి-గన్నవరం

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని చిన అవుటపల్లి పుణ్యఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్ కుమార్ అన్నారు. కేసరపల్లి జాస్తి రామబ్రహ్మం, రంగనాయకమ్మ స్మారక మినరల్ వాటర్ ప్లాంట్ దగ్గర పుణ్యఛారిటీస్ సౌజన్యంతో వాటర్ ప్లాంట్ స్టీరింగ్ కమిటీ, న్యూ కాలనీ డెవలప్మెంట్ కమిటీ సంయుక్త నిర్వహణలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యులు సేవలందించారు. ఈ సందర్భంగా విజయభూషణ్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి తనవంతు సేవలందించటమే లక్ష్యంగా ఉన్నట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక మాట్లాడుతూ.. అందరికీ విజయభూషణ్ కుమార్ ఆదర్శమన్నారు. ఎస్సీ కాలనీ అభివద్ధికి కషి విశేష కషి చేస్తున్నారన్నారు. రూ.10లక్షలతో మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. వైస్ ఎంపీపీ-2 సాతులూరి శివనాగరాజకుమారి, మాజీ సర్పంచ్ చింతా జ్యానేష్, నీలం వ మహెూదయ అంతోని డాక్టర్లు టి.పద్మసుందరి, సాయి తేజ, నీష్మా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

మచిలీపట్నం రూరల్ : 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని బందరు ఆర్‌డిఒ ఐ.కిషోర్ తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బందరు తహశీల్దార్ డి.సునీల్ బాబు, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కిశోర్

మృత్యు కేంద్రంగా...

ప్రమాదకరంగా నదిలో గోతులు
ప్రాణాలు కోల్పోతున్న యువకులు
యనమలకుదురు, పెదపులికల్లో అత్యధిక ఘటనలు

ఎదపులిపాక సమీపంలో కృష్ణా నది తీరం, ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన తరువాత ఇసుకను త్రవ్వుతున్నా ఎక్సకవేటర్ (అంతర్‌చిత్రంలో

ప్రజాశక్తి - పెనమలూరు : యనమలకుదురు, పెదపులిపాక సమీపంలోని కృష్ణా నది మృత్యువుకు చిరునామాగా నిలిచింది. అక్కడ సరదాగా నదిలోకి దిగిన యువకులు మృత్యువాత పడతున్నారు. గతంలోనూ కొంత మంది ప్రాణాలను కోల్పోయారు. తరచూ యువకులు ప్రాణాలను కోల్పోవడం స్థానికకం కలకలం సృష్టిస్తోంది. ఎంతో భవిష్యత్తు కలిగి చేతికి అందివచ్చిన పిల్లలు మృత్యువాత పడి తల్లిదండ్రులకు తీరని దుఖాన్ని మిగులుస్తున్నారు. చనిపోయిన వారిలో చాలా ఉన్నత ప్రతిభావంతులు కూడా ఉన్నారు. ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉన్నవారూ ఉన్నారు. తాజాగా శుక్రవారం యనమలకుదురు వద్ద ఈత కోసం నదిలోకి దిగి ఏకంగా ఐదుగురు బాలుగురు గల్లంతయ్యారు. దీంతో స్థానికులు మరోసారి ఉలిక్కిపడ్డారు.

2016, 2017, 2019 సంవత్సరాల్లో పెదపులిపాక సమీపంలోని కృష్ణా నదిలో ఈతకు దిగి సుమారు 15 మంది వరకూ మృత్యువాత పడ్డారు. 2019లో యనమలకుదురు, రామలింగేశ్వరనగర్ ప్రాంతానికి చెందిన యువకులు నదిలో సరదాగా చేపల వేటకు వెళ్లారు. వేట ముగించుకుని నదిలోకి ఈతకు దిగారు. ఇద్దరు సురక్షితంగా రాగా, మిగిలినవారు గల్లంతయ్యారు. వీరంతా పలు ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తుండేవారు. 2016లో నగరంలోని పలు కళాశాలల్లో చదువుతున్న యువకులు ఇదే తరహాలో పెద పులిపాక నది తీరంలో ఈతకు వెళ్లి లోతట్టు ప్రాతంలో దిగి గల్లంతయ్యారు. వీరి కోసం వెంటనే సమీపంలో ఉన్న మత్స్యకారుడు నదిలోకి దిగి ఒకరిని మాత్రమే కాపాడగలిగాడు. ఇలా అనేక మంది నదిలోకి దిగి ప్రాణాలను కోల్పోతున్నారు.

అక్రమ ఇసుక కారణంగానే

యనమలకుదురు, పెదపులిపాక వద్ద నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల సహాయంతో రాత్రుళ్లు ఇసుకను తరలిస్తుంటారు. నదిలో ఇసుకను తవ్వుతుండటం వల్ల నదిలో అక్కడక్కడా భారీగా గోతులు ఏర్పడ్డాయి. నీటిలో ఈతకు దిగినవారు ఈ గోతులను గమనించలేక గల్లంతవుతున్నారు. పెదపులిపాక వద్ద నదిలో అనేక పెద్దపెద్ద గోతులు ఉన్నాయి. దీంతోపాటు 2016లో పెదపులిపాక నదిలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇసుక రీచ్‌కు అనుమతులు ఇచ్చింది. నది పరిరక్షణ రీత్యా లక్ష క్యూబిక్ మీటర్ల వరకు అనుమతులు ఇచ్చారు. లక్ష క్యూబిక్ మీటర్ల మేర ఇసుక తవ్వకంగా పూర్తయినా తవ్వకాలు జరపడంతో గ్రామస్తులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇసుక క్వారీని నిలిపివేశారు. అయినా భారీగా ఇసుక తవ్వకాలు జరిపారు. ఆ తదుపరి ఎడ్లబండ్ల సాయంంతో ఇసుక తవ్వకాలను జరుపుతూనే ఉన్నారు. అధికారులు మాత్రం దీనిని నియంత్రించడంలో విఫలమవుతున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

పెదపులిపాక, యనమలకుదురు సమీపంలోని కృష్ణా నదిలో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతుండటంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయినా కొందరు నిర్లక్ష్యంగా నదిలోకి దిగి ప్రమాదాల బారిన పడుతున్నారు. శుక్రవారం యనమలకుదురులో జరిగిన ఘటన వద్ద కూడా బోర్డులు ఉన్నాయి. బాలురు దిగిన పాయ వద్ద శివరాత్రి, హోళి సమయంలో మినహా సాధారణ రోజుల్లో ఎవరూ ఈ పాయ వద్దకు వెళ్లరు. ఈ పాయ వద్దకు చేరుకోవాలంటే యనమలకుదురుకు కృష్ణా తీరం నుండి మొదటి పాయ, లంకను దాటుకుంటూ సుమారు నాలుగు కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంది. నదిలోకి ఈతకు దిగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఇలాంటి ప్రమాదాలు తరచుగా పునరావృతమవుతూ ఎన్నో కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి.

సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలోని నున్న సచివాలయాన్ని ఎంపిడిఒ బి.భార్గవి శుక్రవారం సందర్శించారు. ఉద్యోగుల హాజరు, పని తీరు, రికార్డులను ఆమె పరిశీలించారు. జగనన్న గహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఇఒ జిటివి.రమణ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌కు కె తాడేపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండల స్థాయి సైన్స్ ఫేర్ నున్న హైస్కూల్ లో గురువారం జరిగింది. వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తూరు తాడేపల్లి పాఠశాల నుండి సాఫ్టేర్ అండ్ ఆడ్స్ ఉప అంశం నుండి కె. వికాస్ (స్పైడర్) ఏ.దుర్గాప్రసాద్ (సర్వియింగ్ రోబో), హీల్ద్ అండ్ క్లీన్‌లైన్స్ ఉప అంశం నుండి బి.వైష్ణవి సుకరల (శానిట్రెజర్), రూపస్ (విల్ చెయిర్) ప్రాజెక్టులు జిల్లాస్థాయికి ఎంపికయ్యాయి.

పిఆర్‌టియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శిగా మనోహరరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం : పిఆర్‌టియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ.మనోహరరావు నియమితులయ్యారు. రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, కరుణానిధి మూర్తి తదితరులు పాల్గొని నియామక పత్రాన్ని అందజేశారు. టీచర్ల బదిలీలకు గడువు పెంచాలని, సర్వర్ వేగం పెంచాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

41 మందికి కారుణ్య నియామక పత్రాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కారుణ్య నియామకం కింద 41 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుక్రవారం నియామక పత్రాలను అందించారు. ఎపిఎస్ ఆర్‌టిసిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులు 20 మందికి సంక్షేమ శాఖలో, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో ఐదుగురికి, జిల్లా పంచాయతీరాజ్ విభాగంలో ఇద్దరితో కలిపి మొత్తం 27 మందికి గ్రామ సచివాలయాల్లో పనిచేసే విధంగా ఉద్యోగాలను కేటాయించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు జూనియర్ అసిస్టెంట్లుగా 10 మంది, వీఆర్వోగా ఒకరు, ఆఫీస్ సబార్డినేట్గా ముగ్గురుతో కలిపి మొత్తం 14 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం..వెంకటేశ్వర్లు, జిల్లా ప్రజా రవాణాధికారి నాగేశ్వరరావు, కలెక్టరేట్ సెక్షన్ ఏ-7 సుందర్ పాల్గొన్నారు.

18న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఈనెల 18న రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలకు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికకు ఈనెల 1న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఒక గౌరవ అధ్యక్ష, ఒక అధ్యక్ష, ఒక సహాధ్యక్ష, నాలుగు ఉపాధ్యక్ష, ఒక ప్రధాన కార్యదర్శి, రెండు సంయుక్త కార్యదర్శులు, ఒక కోశాధికారి, ఒక ప్రచార కార్యదర్శి, ఒక కార్యనిర్వాహక కార్యదర్శి పదవులకు 18న గాంధీనగర్‌లోని ఎన్‌జిఒ హోంలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 11.30 నుండి 12.30 గంటల వరకు నామినేషన్ల పరిశీలన జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు, వెంటనే ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యండి ఇక్బాల్ సహాయ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర సంఘ కార్యదర్శి ఏ.రంజిత్ కుమార్ నాయుడు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

పటమటలో విషాదఛాయలు

సరదాగా ఈతకు వెళ్లి విగత జీవులుగా మారడం చూసి చూసి గుండెలవిసేలా రోదిస్తున్నారు. గల్లంతైన ఐదుగురులో ముగ్గురు పటమట ప్రాంతంలోని జిడిఇటి మునిసిపల్ స్కూల్, ఇద్దరు పటమట జడ్‌పి పాఠశాలలో చదివారు.

కొనసాగుతున్న గాలింపు

గల్లంతైన వారి కోసం సాయంత్రం 5 గంటల నుండి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలింపు చేపడుతున్నాయి. వీరిలో ఇద్దరు మృతి చెందారు. వారి మృతదేహాలను వెలికి తీసి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

కృష్ణానది వద్దనే తల్లిదండ్రులు

రాత్రి 7 గంటల సమయంలో ఇద్దరు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇంకా ముగ్గురి కోసం తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో కృష్ణానది ఒడ్డునే వేచి ఉండటం కలిచివేస్తోంది. తమ పిల్లలు వస్తారని, వారు వచ్చే వరకు తాము ఇక్కడే ఉంటామని తల్లిదండ్రులు, బంధువులు రోధిస్తున్నారు. అక్కడే రాత్రి 9 గంటలైన ఎదురుచూడటం కలచివేస్తోంది.

గాలింపు చర్యలు నిరంతరం నిర్వహించాలి : సిపిఎం

గల్లంతయిన విద్యార్థుల తల్లిదండ్రులను శుక్రవారం రాత్రి సిపిఎం నాయకులు పి.కృష్ణ, వి.గురుమూర్తి పరామర్శించారు. గల్లంతైన వారికి కోసం గాలింపు కొనసాగించాలని కోరారు.

అన్యాక్రాంతమైన ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపాలి

ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నంలోని జ్యోతిబాపూలే విజ్ఞానకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేసిన భూముల అక్రమణలకు, అన్యాక్రాంతానికి గురికాకుండా రక్షణ కల్పించేందుకు తీసుకు వచ్చిన 9/77 చట్టాన్ని నిర్వీర్యం చేసేవిధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం దళితులు, పేదలకు పంపిణీ చేసిన భూములను ఎవరూ కొనుగోలు చేయకూడదని, అన్యాక్రాంతం చేయకూడదని చట్టం చెబుతోందన్నారు. వాటిని కొనుగోలు చేసిన వారిపై ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈచట్టాన్ని పట్టించుకోకుండా నందివాడ మండలం ఇలపర్రు, పోలుకొండ, శంకరంపాడు, అనమనపూడి, తిమిరిశ, వెన్ననపూడి, పెద్దవిరివాడ, తుమ్మలపల్లి, కుదరవల్లి గ్రామాల్లోని ఫీల్డ్ లేబర్ కో ఆపరేటివ్ సొసైటీలకు చెందిన 1100 ఎకరాల భూములను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కలెక్టర్ ఉత్తర్వులివ్వడం సరికాదన్నారు. కోర్టు వివాదాల్లో ఉన్న భూములకు సైతం రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించడం దారుణమన్నారు. అక్రమంగా తవ్విన ఆక్వా చెరువుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎపి సడా చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ చట్ట నిబంధనల ప్రకారం ప్రతి చెరువును రెన్యూవల్ చేయాలని, అందుకు గ్రామ సభలు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, ఉపాధ్యక్షులు వై.మధు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 8వ అదనపు జిల్లా కోర్టు
యం.వి.ఓ.పి నెం:103/2022
బిట్వీన్:-
పొట్లూరి ఝాన్సీ.........పిటీషనర్
మరియు
యండకృత్తి శాస్త్రి మరియు ఇతరులు........ రెస్పాండెంట్స్
టు,
రెస్పాండెంట్ నెం: 1, యండకృత్తి శాస్త్రి, తండ్రి: బుల్లయ్య , ఆటో డ్రైవర్ , డోర్ నెం:28-116 , యనమలకుదురు, విజయవాడ, కృష్ణాజిల్లా,
రెస్పాండెంట్ నెం:2,రాచ్చమల్ల వెంకట నారాయణ, తండ్రి : ఆంజనేయులు, ఆటో ఓనరు డోర్ నెం:4-45/2, గండిగుంట, ఉయ్యూరు విలేజి మరియు మండలం, కృష్ణాజిల్లా. ప్రస్తుత నివాసం: పుట్టరోడ్డు, రామలింగేశ్వరనగర్, విజయవాడ-13
పై నెంబరు పిటీషన్‌లో మీరు రెస్పాండెంట్స్ నెం:1మరియు2 వార్లు అయిఉన్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా ది.06-01-2023న వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరు గాని, మీ తరుపున లాయరు గాని పై కోర్టు వారి వారి ఎదుట ఉదయం గం॥10-30ని॥లకు హాజరు కావలసి ఉన్నాది.లేని పక్షంలో మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.
వాయిదా తేది: 06-01-2023
రాయపాటి వెంకట లక్ష్మీ నరసింహారావు
పిటిషనర్ తరుపున న్యాయవాది,
గవర్నరుపేట, విజయవాడ-2, సెల్ నెం:9848608799
విజయవాడ,
తేది: 17-12-2022

IN THE COURT OF THE MVACT CUM XXVI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P.No. 272 Of 2021
Betweeri:
P.Jaya Rao
...Petitioner
AND
S.S.A Salam Niyazi and others
...Respondents
To,
K.Deepak S/o. Srinivasa Rao, R/o.59A-17/1, 19B, F.No.105, Saikrishna Nivas, NSR Nagar, Patamata, Vijayawada Urban, Krishna Dist - 520 008.
Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name Darla Subbulu in a motor vehicle' accident which occurred on 20-03-2020 under the limits of I.S. Kothapatnam.
The above case is posted to **11-01-2023** at **10-30** AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioners
Office : Flat No. 212, Jamuna Towers, Opp. Yashoda Hospital,Malakpet, Hyderabad-36.
9848052455, 9848051707

వంట ఏజెన్సీ నిర్వాహకురాలిపై రాజకీయ కక్ష

పెనమకూరు పాఠశాల స్వీపర్ తొలగింపు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

పెనమకూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్ ఏజెన్సీ, స్వీపర్లను ఒకేసారి తొలగించి, కొత్తవారిని నియమించడంతో పాఠశాలలో, నిర్వాహకుల్లో గందరగోళ వాతావరణం చోటు చేసుకుంది. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వరరావుకు తమ గోడును వినిపించుకోవడానికి బాధితులు విద్యాశాఖ కార్యాలయానికి వచ్చారు. మిడ్ డే మీల్స్ నిర్వాహకులు శ్రీకాకుళపు సరళ, స్వీపర్ వేల్పూరి లీలావతి ఎంఇఒ జి.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పాత్రికేయుల సమక్షంలో తమ గోడును వెల్లడించారు. ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డివిఎన్ శ్రీలక్ష్మి స్థానిక రాజకీయ నాయకులతో కలిసి టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న మమ్ములను తొలగించి వేరే వారిని నియమించారని తెలిపారు. 10 సంవత్సరాలుగా మిడ్ డే మీల్స్ ఏజెన్సీ ద్వారా విద్యార్థులకు భోజనం వండుతున్నానని నిర్వాహకురాలు సరళ, మూడు సంవత్సరాలుగా స్వీపర్‌గా పనిచేస్తున్నానని లీలావతి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇదే పని చేసుకుని జీవిస్తున్న తమను రాజకీయ ఒత్తిళ్లతో తొలగించటం వల్ల తమ జీవనోపాధి పోయిందని, తమ పొట్ట మీద కొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాల కోసం ఒకరి బ్రతుకు మీద కొట్టడం అన్యాయమని వాపోయారు. ప్రధానోపాధ్యాయురాలు అన్యాయంగా తమను తొలగించారని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసి, ఎలాంటి నోటీసులు, హెచ్చరికలు చేయకుండా, ఎస్ఎంసి కమిటీ తీర్మానం కూడా చేయకుండా తమను తొలగించారని తెలిపారు.

సరిగా పనిచేయటం లేదనే తొలగించా : హెచ్ఎం

వంట ఏజెన్సీ, స్వీపర్ పని చేసేవారు సరిగా పనిచేయడం లేదని, ఎన్నోసార్లు హెచ్చరించినా తమ పనితీరు మార్చుకోలేదని , సమయానికి పిల్లలకు భోజనం వండరని, వండిన అన్నం నాణ్యంగా ఉండదని, స్థానిక ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ గడపగడపకు వచ్చినప్పుడు కూడా 11 గంటల 30 నిమిషాల వరకు భోజనం వండలేదని తెలిపారు. స్వీపర్ బాత్రూంలో సరిగా శుభ్రం చేయదని, రోజుకు మూడుసార్లు కడగాల్సి ఉండగా ఒకసారి కడిగి వెళ్లిపోతుందన్నారు. వీరి పనితీరుపై ఎస్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్ పెట్టి తీర్మానించగా 30 మంది మెజార్టీ సభ్యులు వీరిని తొలగించాలని కొత్తవారిని నియమించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎంఇఒకు వివరణ ఇచ్చి వీరిని తొలగించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ఎంఇఒ వెంకటేశ్వరరావు వివరణ : ఈ విషయమై ఎంఇఒ జి.వెంకటేశ్వరరావు వివరణ ఇచ్చారు. తన దృష్టికి ఎలాంటి పేపర్ కంప్లైంటు రాలేదన్నారు. వీరిని తొలగించడంలో తనకు ఏ సంబంధం లేదన్నారు. ఇదంతా ప్రధానోపాధ్యాయురాలు సొంత నిర్ణయంగా తీసుకున్నారన్నారు. తనకు నోటి మాట ద్వారా నాలుగు రోజుల క్రితం మిడ్ డే మీల్స్ ఏజెన్సీ పనితీరు బాగోలేదని చెప్పారని, మీకు అనుకూలమైన వారిని నియమించుకోవాలని తెలిపానన్నారు. కానీ ఒకేసారి ఇద్దరినీ తొలగించి,కొత్త వారిని నియమించే వ్యవహారం తనకు తెలియదన్నారు.

ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం

ఒకేసారి ఇద్దరినీ తొలగించే అధికారం నీకు ఎవరు ఇచ్చారు. గ్రామంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు పాఠశాలకు సంబంధించిన ఒరిజినల్ ఎస్ఎంసి తీర్మానం రికార్డు పుస్తకం తీసుకుని నా దగ్గరికి వచ్చారు. మన అధికారిక రికార్డు పుస్తకం రాజకీయ నాయకులకు ఇవ్వడం ఏంటి? ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా నా దష్టికి తీసుకురాకుండా ఇద్దరు పని చేసే వారిని తొలగించి కొత్తవారిని నియమించడం ఏంటి, నీ ఇష్టం వచ్చినట్లు చేస్తావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తనకు ఏ విధమైన ప్రమేయం లేదని ఎంఈఓ వివరణ ఇచ్చారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి

మండల కేంద్రం మోపిదేవి శివారు బోడగుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని 31 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన పీటర్ పాల్ సింగ్ దంపతులు ఉచితంగా యూనిఫాం దుస్తులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికార కొడాలి రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కల్పన, దుస్తుల దాతలు పీటర్ పాల్ సింగ్ దంపతులు, గ్రామస్తులు యెహోవా, నందిగం అభిషేకరావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం పుట్టిన రోజుకు పోస్టల్ శాఖ ప్రత్యేక ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పోస్టల్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.10 చెల్లించి ఈ పోస్టు ద్వారా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు చెప్పొచ్చునని పేర్కొన్నారు. వారి పేరు చిరునామాతో సహా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు సందేశం చేరుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 20 నాటికి హెడ్ పోస్ట్ ఆఫీస్‌కు వచ్చి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు స్మార్ట్ లివింగ్ పోగ్రాంను పురస్కరించుకొని హెల్మెట్‌పై పురవీధుల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్కూల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, వాహన వినియోగదారులు, ప్రజలకు హెల్మెట్ వినియోగం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు గులాబీలు అందించి హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి వ్యక్తి సురక్షితమైన జీవన విధానం అలవర్చుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు డప్పులు వాయిస్తూ వినూత్నంగా ప్రజలను ఆకట్టుకునేలా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

విద్యుత్ లైన్ల మరమ్మతులు జరుగుతున్న కారణంగా శనివారం ఉదయం 9.30 నుండి 12.00 గంటల వరకు నారాయణపురం, పంబలగూడెం, టెంపుల్ కాలనీ, సుందరయ్య నగర్, మందులగూడెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎపిఎస్‌పిడిసిఎల్ మచిలీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భాస్కరరావు తెలిపారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

ప్రజాశక్తి- కోడూరు

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపై తీవ్రమైన పని ఒత్తిడి లేకుండా చేయాలని సిఐటియు కృష్ణా నాయకులు ఎం.పోలినాయుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు. కోడూరులోని గొల్లపాలెం రోడ్డులోని సంఘ కార్యాలయంలో శనివారం సిఐటియు కోడూరు మండల నాల్గో మహాసభ జరిగింది. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకుంది. నూతన కమిటీ గౌరవాధ్యక్షులు బి.విక్టోరియా, అధ్యక్షులు వి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా వి.సువర్ణ కుమారి, లంకమ్మ, కార్యదర్శిగా చాట్రగడ్డ దేవ దీవెన, సహాయ కార్యదర్శులుగా నాగరాణి, సాయిబాబు, కోశాధికారి సిహెచ్ వెంకటనారాయణ, సభ్యులు ఎం.కరుణ కుమారి, లలిత కుమారి, శాలిని, హేమలత, రత్నకుమారి, నాగమణి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలబత్తిన మోహన్ రావు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, బుక్ పేపర్లు వీఆర్ఏ సంఘ సభ్యులు, మిడ్ డే మీల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలినాయుడు

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అవనిగడ్డలోని కరిపినేని రంగనాయకమ్మ గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహభరితంగా జరిగాయి. నూజివీడుకు చెందిన లవ్ ఇన్ యాక్షన్ ఫెలోషిప్ నిర్వాహకులు ఐజాక్ బండి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు సువార్తను అందించారు. అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ క్రిస్టియన్(వెంకటకృష్ణ) విశిష్ట అతిథిగా పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ సాల్మన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇ.మోజేష్ జార్జ్ ముల్లార్(తంబి), విజయ్ కుమార్, విలియం కేరి, విశ్రాంత డిసిపి బాబురావు దంపతులు పాల్గొన్నారు. దైవ సేవకులకు మాదివాడ క్రిస్టియన్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. తునికి చెందిన సువార్త గాయకులు ఇసాక్ పాటలు ఆలరించారు.

ఆర్ఐ సునీతకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మోపిదేవి.

మోపిదేవి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఇప్పటివరకు విధులు నిర్వహించిన పి.సునీత ఉయ్యూరు ఆర్‌డిఒ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కోడూరు తహశీల్దార్ కార్యాలయానికి చెందిన ఏఆర్ఐ ఎం.సునీల్ బదిలీపై రానున్నట్లు మోపిదేవి తహశీల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం మోపిదేవి మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బదిలీపై ఉయ్యూరు వెళుతున్న ఆర్ఐ పి. సునీతకు తహశీల్దార్ కె.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీనివాసమూర్తి, బొడ్డు శ్రీనివాస్, కే మోహన్ రావు, నీల్ కాంత్, కే వేణు, వెంకటరమణ, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, విఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఆర్ఐ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ తదితరులు

ఎల్ఐసిని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)కి క్షేత్ర పర్యటనకు వచ్చారు. కళాశాల అర్థశాస్త్ర విభాగపు అధిపతి ఎ.వీరకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు జీవిత బీమా సంస్థ మేనేజర్ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ప్రభాకరరావు, క్లైమ్స్ విభాగానికి చెందిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పుష్ప సాయి, ఏబీ ఎం సాయిరాం విద్యార్థులకు జీవిత బీమా సంస్థ నుండి అందే వివిధ సేవల గురించి ప్రత్యక్షంగా వివరించారు. క్లైమ్స్, నామినీ ప్రపోజల్ ఫారమ్స్, రివైవల్స్, నూతన వ్యాపారం, పాలసీల పునరుద్ధరణ, మెచ్యూరిటీ క్లైమ్స్ తదితర అంశాల గురించి వివరించారు

అవాస్తవ ప్రచారం సరికాదు

లింగారెడ్డిపాలెం పిఎసిఎస్ చైర్మన్ చిట్టిప్రోలు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నిధులు దుర్వినియోగం జరిగాయని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆ సంఘం చైర్మన్ చిట్టిప్రోలు బ్రహ్మారావు ఖండించారు. ఏటేటా ఆడిట్ నివేదికలు వస్తున్నాయనీ, గత ఏడాది నివేదిక కూడా వచ్చిందన్నారు. దాంట్లో ఎలాంటి నిధులు దుర్వినియోగం జరగలేదని సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారన్నారు. అధికారులకు కొత్త పేర్లతో, సంబంధం లేని ఫోన్ నెంబర్లతో నోటీసులు ఇస్తున్నారన్నారు. ఒకవేళ మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి అని కోరారు. కోడూరు మండలంలో కొంతమంది వ్యక్తులు లింగారెడ్డిపాలెం సొసైటీ ప్రతిష్టను దెబ్బతీయడానికి సొసైటీ సభ్యులను అల్లరి పాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సొసైటీ లో పనిచేసే సభ్యులు నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ చిట్టిప్రోలు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా వర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు శుక్రవారం మొదల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాలలో ప్రారంభమయ్యాయి. పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సిద్దార్ధ విద్యా సంస్థలు చదువుతో పాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అందుకే సిద్దార్ధ విద్యా సంస్థల నుండి ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఏటా అంతర కళాశాలల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి జంపాల పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చినబాలు మాట్లాడుతూ లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిదగే పోటీలకు పిబి సిద్దార్ధ కళాశాలతో పాటు, వికాస్ కళాశాల, విజయ డిగ్రీ కళాశాల, ఆంధ్ర లయోలా కళాశాల జట్లు పాల్గొన్నాయని తెలిపారు.

పోటీలకు ఎంపికైన హిందూ హైస్కూల్ విద్యార్థులు

రెజ్లింగ్ పోటీలకు హిందూ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 18 నుంచి 20 వరకు తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగే 66వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఎంపికయ్యారని కొత్తపేట ఎస్‌కెపివి హిందూ హైస్కూల్ కార్యదర్శి కె.ఎల్.వి. మోహనరావు తెలిపారు. శుక్రవారం ఎంపికైన క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ జరగ బోయే రెజ్లింగ్ పోటీల్లో కూడా విద్యార్థులు రాణించాలని ఆకాక్షించారు. అండర్-14 విభాగంలో ఎం.మాధురి, వి.యేసు బాబు, ఎస్.చరణ్, టి.జస్వంత్‌లు ఎంపికయ్యారని పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ ఎం.ఎస్.భారత్ కుమార్ తెలిపారు . అదేవిధంగా అండర్ -17 బాలికల విభాగంలో బి.నీహారిక, బి.పుష్ప, జి.మోనికా, కె.వరలక్ష్మి, ఎస్.కె. మదీనా ఎంపికయ్యారని తెలిపారు. అండర్ -17 బాలుర ఫ్రీ స్టైల్ విభాగంలో జి.బి.హెచ్.సాయిబాబు, డి.సోమ శేఖర్, కె.దిలీప్ కుమార్, ఎం. సాయి నాయక్ , ఎం. బంగారు రెడ్డి, డి.షణ్ముఖ శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు. గ్రీకో రోమన్ విభాగంలో జి. సేవేంద్ర, సిహెచ్ సాయి బాబు, ఎస్.రాజ్ దీపక్, ఎం.మణికంఠ, కె.ప్రవీణ్, బి.జస్వంత్‌లు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా వ్యాయమ ఉపాద్యాయులు ఎం.వి. సత్యప్రసాద్, ఎస్.లక్ష్మి, ఎన్.సిసి అధికారి బి.బ్రహ్మేశ్వరరావు విద్యార్థులను అభినం దించారు.

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు మండలంలోని కాకర్ల మం డల పరిషత్ ప్రాథమిక శాలలో నాడు నేడు పథకం కింద రూ.25 లక్షలతో ని ర్మించనున్న అభివద్ధి పనులకు ఎమ్మె ల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈకార్యక్రమం లో జడ్పిటిసి యరమల రామచంద్రా రెడ్డి, సర్పంచ్ తాళ్లూరి రాధా రుక్మిణి, తాళ్లూరి ఎంపిటిసి బేబి దివ్య, లక్ష్మీపు రం పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పరిశోధనలపై యువత దృష్టి సారించాలి : కలెక్టర్

- ఉత్సాహంగా నలంద కలశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : ఆధునిక సాంకేతిక పరంగా ఎంతో పురోగమిస్తున్నా బేసిక్ సైన్స్ లో మాత్రం ఇంకా వెనుకబడే ఉన్నామని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణల వైపు దృష్టి పెట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎంతో ఉల్లాసంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల క్రితం ఎటువంటి వసతులు లేని రోజుల్లోనే, పెద్ద చదువులు లేకపోయినా, ఉత్సుకతతో శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు చేశారన్నారు. సైన్స్, పరిశోధనల పట్ల ఎవరు ఆసక్తి చూపడం లేదని, పరిశోధనలకు అనుకూలమైన వాతావరణం లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో. ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మెన్ ప్రొఫసర్ కె. రామమోహనరావు, నలంద విద్యాసంస్థల కరెస్పాండంట్ ఏ విజయబాబు, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్ శుక్రవారం విచ్చేశారు. శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన మంత్రి ఉషశ్రీ చరణ్‌కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు

ఉత్సాహంగా ఎద్దుల బల ప్రదర్శన

కర్రసాము చేస్తున్న మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి-నందిగామ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో భాగంగా తెదేపా నేతలు, రైతులతో కలసి జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన (బండలాగుడు) పోటీలు రెండోరోజు శుక్రవారం పట్టణ శివారు బైపాస్ రోడ్డు తేజ స్కూల్ వద్ద ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా సాగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఎడ్ల జతలు పాల్గొన్నాయి. శుక్రవారం ఎడ్ల బండి పోటీలను మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం తాతయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పరిసర ప్రాంత రైతులు, తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ర సాము చేసిన అబ్బుర పరిచిన మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

ఎడ్ల పందాల పోటీలలో జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కర్ర సాము చేసి ప్రేక్షులను అలరింపచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ కాలేజి రోజుల నుండి కర్ర సాము చేయటంలో మంచి ప్రావీణ్యం ఉందని తెలిపారు.

రోడ్డు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రేపూడి క్రాస్ రోడ్డు ఈపచెట్టు సెంటర్ నుండి కూనపరాజుపర్వ గ్రామానికి మెటల్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు రక్షణ నిధికి కూనప రాజుపర్వ గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. ఉత్తర హరిజనవాడ నుంచి రేపూడి క్రాస్ రోడ్డు ఈప చెట్టు సెంటర్ నకు వెళ్ళుటకు ఉన్న లింక్ రోడ్డు మార్గము ఉన్నదని, ఈ రోడ్డు నుండి వెళ్లి సుమారు 400 మంది రైతులు వీరు సుమారు 300ఎకరాల విస్తీర్ణంతో సాగు చేస్తున్నారని, ఈ లింక్ రోడ్డు బాగా దెబ్బతిని చాలా అధ్వానంగా ఉంద న్నారు. చాలా చోట్ల రహదారి మధ్యలో గుంతలు ఉండటం వలన వర్షము వచ్చినప్పుడు రైతు ప్రజలకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా ఉన్నదని వివరిం



చారు. ఈ రహదారి మధ్యలో ముళ్లపొదలు ఉన్నందువల్ల గ్రామంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని కనుక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రక్షణనిధిని కోరారు.

కేశినేని ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి కంచికచర్ల : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటంలో కేశినేని ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయమని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. గత నెల 29 వ తేదీన కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంచికచర్ల ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ శిబిరం ద్వారా కంటి పరీక్షలు చేయించుకున్న 470 మందికి శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఉచితంగా కళ్ళ జోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలకు, సంఘ సేవ కార్యక్రమాలకు

కళ్ల జోళ్ళు పంపిణీ చేస్తున్న తంగిరాల సౌమ్య

ఎంతో తోడ్పాటునిస్తున్న కేశినేని శివనాద్ (చిన్ని) ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు వేమా వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు

హెల్త్ ఇన్ఫినిటీ పాలసీతో అపరిమిత ప్రయోజనాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటీ పాలసీతో అపరిమిత ప్రయోజనాలు ఉంటాయని రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాకేష్ ఫైన్ ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ ఇన్సూరెన్స్ సంస్థ మొట్ట మొదటి సారిగా ఆరోగ్య బీమా ఉత్పత్తిని ప్రశపెట్టిందన్నారు. అపరిమిత ప్రయోజనాలు అందించే రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటీ పాలసీ 5 కోట్ల వరకు అత్యధిక ఇన్సూర్డ్ పొందే అవకాశం ఉంటుం దని తెలిపారు. రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటీ పాలసీ సంస్థ వెబ్‌సైట్‌ను దేశ వ్యా ప్తంగా 131 శాఖా కార్యాలయాల నుండి కొనుగొలు చేయవచ్చని తెలిపారు.

19 నుండి రాజేశ్వరి కాఫీ క్లబ్ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 19వ తేదీ నుండి అత్యధిక మంది అభిమానించే జీ తెలుగు నందు రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినోదంతో పాటు కుటుంబ సమేతంగా ఆనందించే విధంగా కార్యక్రమాలను అందించడంలో జీ తెలుగు ముందుంటుందని తెలిపారు. ఎప్పటికపుడు సరికొత్తదా ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 19వ తేదీ నుండి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

రామానుజాచార్య నూతన విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీ భగవద్రామానుజ గోష్ఠి వ్యవస్థాపకులు శ్రీమాన్ తట్టా లక్ష్మీ నరసింహా చార్యులు (టిఎల్ఎన్ ఆచార్యులు) ఆధ్వర్యంలో భగవద్రామానుజుల వారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఉన్న రామానుజ చార్ల నూతన విగ్రహాన్ని మేళ తాళాలు నడుమ గోవింద నామస్మరణలతో స్వామివారినూతన విగ్రహాన్ని ఉదయభాను స్వయంగా వాహనం మీదకి చేర్చి కొబ్బరికాయ కొట్టి స్వామివారి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మనేపల్లి నాగ బ్రహ్మం, ఎస్టీ విభాగం అధ్యక్షులు బాద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.